www.vishalabharati.com
epaper:vishalabharati.com

మంగళవారం, హైదరాబాద్
26 సెప్టెంబర్ 2023

# విశాల భారతి

GREATER HYDERABAD

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

మీకు వత్తిడి లేని జర్నలిజంపై ఆసక్తి ఉందా..? అయితే మీకు ఆ అవకాశాన్ని మేం కల్పిస్తాం. స్థానిక సమస్యలపై అవగాహనతో కూడిన అనుభవం ఉంటే చాలు.. సమాజహితమే లక్ష్యంగా వెలువడి, ఎంతో నిబద్ధతతో తక్కువ కాలంలోనే రాష్ట్ర వ్యాప్తంగా శరవేగంగా విస్తరిస్తున్న 'విశాల భారతి' తెలుగు దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది. ఉమ్మడి రంగారెడ్డి, హైదరబాద్ మెదక్ జిల్లాల్లో పనిచేసేందుకు జిల్లా ఇన్‌చార్జిలు , మండల రిపోర్టర్లు కావలెను. జర్నలిజంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది.

సంప్రదించవలసిన నంబర్లు
ఫోన్ : 85004 62531,99084 15381
మెయిల్ : ashokvbnews@gmail.com



బహుజనుల గొంతుక
డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్

- గుల్మార్ కాలనీ లో డాక్టర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ
- పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గాంధీ

బడుగు బలహీన,పీడిత వర్గాల గొంతుక డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు.

2



గీతంలో ఘనంగా ప్రపంచ
ఫార్మసిస్ట్ దినోత్సవం

గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ, హైదరాబాద్ లో ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవం - 2023ని పురస్కరించుకుని 'ఆరోగ్య వ్యవస్థలను మెరుగుపరచడంలో ఫార్మసిస్టుల పాత్ర' అనే అంశంపై ఒకరోజు జాతీయ సింపోజియాన్ని సోమవారం నిర్వహించారు.

4




అంగన్వాడి కార్మికులను
ప్రభుత్వ ఉద్యోగులుగా
గుర్తించాలి

- సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎర్ర అశోక్
- అంగన్వాడీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

3



# అర్హులందరికీ గృహలక్ష్మి పథకం అందాలి

**కాంగ్రెస్ పార్టీ అద్వర్యంలో భారీ ధర్నా**

**అధికారపార్టీ నేతలు భూకబ్జాలకు పాల్పడుతున్నారు**

**ప్రభుత్వ బోర్డులు సైతం తొలగించిన అధికార ప్రతినిధులు ?**





**మూఢుచింతలపల్లి,విశాలభారతి;**

అర్హులందరికీ గృహ లక్ష్మీ పథకం అందాలని అధికార ప్రతినిధుల తీరును నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. మండల పరిధిలోని కేశవరం గ్రామంలో డబల్ బెడ్రూం అర్హులకు అందక ఎన్నో సమస్యలతో ఇబ్బందులు పడుతున్న గ్రామ ప్రజలకు ఇవ్వకుండా అనర్హులకు గృహాలక్ష్మి మరియు సర్వే నంబర్ 226 ప్రభుత్వ భూమిని (కొంత మంది బిఆర్ఎస్ నాయకులు) కబ్జా కోరులు అక్రమంగా కబ్జా చేసి ప్లాట్లు చేసి విక్రయిస్తున్నారని కేశవరం గ్రామ ప్రజలు భారీ ఎత్తున ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్బంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ మాట్లాడుతూ కేశవరంలో నిరుపేదలకు ప్రభుత్వ పథకాలలో తీవ్ర అన్యాయం జరుగుతున్నదని గృహ లక్ష్మి పథకం పెద్ద పెద్ద బంగళాలు ఉన్న వారికే ఇచ్చారని, గ్రామంలో 226 సర్వే నంబర్ ప్రభుత్వ భూమిలో ల్యాండ్ గ్రాఫర్స్ కబ్జా చేసి విక్రయించడం అన్యాయమని అన్నారు. విచిత్రం ఏమిటి అంటే అక్కడ రెవెన్యూ అధికార యంత్రాంగం వారు ఏర్పాటు చేసిన బోర్డును సైతం తొలగించి గుంతలో పాతి పెట్టడం చూస్తే కబ్జా కోరులు ఎంత దారుణానికి పాల్పడుతున్నారో అర్ధం ఆవుతుందని వెంటనే ప్రభుత్వ భూమిని సర్వే చేసి దానికి హద్దులు పాతాలని లేని యెడల రాబోయే రెండు మూడు రోజుల్లో పెద్ద ఎత్తున ధర్నాచేస్తామని హెచ్చరించారు. గ్రామ ప్రజల కొరకు ఎంత వరకైనా పోరాడడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు శేఖర్ యాదవ్, వార్డ్ మెబర్ వెంకటేష్, మల్లేష్‌యాదవ్, ఉప్పెన జగదీశ్వర్, విజయ్, రవి, యూసుఫ్, రామ స్వామి, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు,



# అన్ని పార్టీలు 10 సీట్లు ఇవ్వాల్సిందే

## ఓయూ విద్యార్థి ఉద్యమకారుల డిమాండ్

**ఓయూ,విశాలభారతి:** ఓయూ కేంద్రంగా ప్రత్యేక తెలంగాణ సాధన కోసం జరిగిన ఉద్యమంలో యూనివర్సిటీ విద్యార్థులు యావత్ తెలంగాణ విద్యార్థులను, ప్రజలను చైతన్యం చేసి ఉద్యమాన్ని ఊవెత్తిన తీసుకెళుతున్న క్రమంలో అనేక మంది విద్యార్థి ఉద్యమకారులు అరెస్టులకు, లాటిదెబ్బలకు సైతం ఎదురు నిలబడి పోరాటం చేస్తున్న క్రమంలో ఎంతోమంది విద్యార్థులకు తలలు పగిలి కాళ్లు చేతులు విరిగి నెత్తురులో ముద్దాయి చివరకు ఆత్మ బలి దానాలను చేసుకొని ప్రత్యేక రాష్ట్రంను సాధిస్తే ఆ సాధించిన రాష్ట్రంలో

..మిగతా |2| లో

## ఖైరతాబాద్ గణపతిని దర్శించుకున్న నీలం మధు

**పటాన్ చెరువిశాలభారతి :** హైదరాబాద్ మహానగరంలోనే అతిపెద్ద వినాయకుడైన ఖైరతాబాద్ గణనాథుడిని నీలం మధు ముదిరాజ్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక దర్శనానికి విచ్చేసిన నీలం మధు ముదిరాజ్ కి నిర్వాహకులు ఘన స్వాగతం పలికి సత్కరించారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ ఖైరతాబాద్ మహాగణపతి ఈ ఏటా దశామహావిద్య గణపతిగా దర్శనం ఇవ్వడం అద్భుతమన్నారు. దశ మహావిధ్య గణపతిగా స్వామివారి రూపాన్ని చూస్తుంటే మహిమాన్వితంగా ఉందన్నారు. స్వామి వారి ఆశీస్సులతో తెలంగాణ ప్రజలంతా సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.



ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకుడు సింగారి రాజకుమార్, జాయింట్ సెక్రటరీ ముకేశ్, షాబాద్ అఖిల్, రాజశేఖర్, పాల్గొన్నారు.

vishalabharathi
Telugu Daily
విశాల భారతి
తెలుగు దినపత్రిక




# బహుజనుల గొంతుక డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్

- **గుల్మార్ కాలనీ లో డాక్టర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ**
- **పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గాంధీ**

**శేరిలింగంపల్లివిశాల భారతి:** బడుగు బలహీన,పీడిత వర్గాల గొంతుక డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు.గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గుల్ మోహర్ కాలనీ లో వెల్ఫేర్ అసోసియేషన్ సహకారంతో వారి ఆధ్వర్యంలో నూతనంగ ఏర్పాటు చేసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ సాయి బాబా,కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డ్ గ్రహీత డాక్టర్ పసునూరి రవీందర్ లతో కలిసి,ఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని అవిష్కరించుకోవడం చాలా సంతోషకరమని,అంబెద్కర్ విగ్రహ ఏర్పాటుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలని తెలిపారు. అంబేద్కర్ రాసిన పటిష్ట రాజ్యాగం వల్లే దేశం సుస్థిరంగా ఉందని,సమసమాజ స్థాపన కోసం ,సమానత్వం కోసం ఆయన కృషి ఎనలేనిదని కొనియాడారు.చిన్న రాష్ట్రాలతోనే అభివృద్ధి సాధ్యమని నమ్మి ఆర్టికల్ 3 ని ఏర్పాటు చేశారని గుర్తు చేశారు.ఆయన చూపిన బాటలోనే పయనించి దశాబ్దాల తెలంగాణ స్వరాష్ట్ర కాంక్షను సీఎం కేసీఆర్ నేతృత్వంలో సాకారం చేసుకున్నామని చెప్పారు. పేదల పెన్నిధి,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,భారత రత్న డాక్టర్ అంబేద్కర్ దేశం కోసం ఎంతో కృషి చేశారని, రాజ్యాంగం రాసిన నవ భారత నిర్మాతకు అధ్యడన్నారు.ఈ రోజు సంక్షేమ పథకాలు ప్రతి పేద ప్రజలకు అందుతున్నాయంటే అది అంబెద్కర గ్గమనకు కలిపించిన హక్కని, పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రామస్వామి యాదవ్, గ్రంథలయా డైరెక్టర్ గణేష్ ముదిరాజ్, మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,గులమోహర్ కాలనీ ప్రెసిడెంట్ ఖాసీం ,బీఆర్ఎస్ పార్టీ నాయకులు మంత్రిప్రగడ సత్యనారాయణ, చెన్నం రాజు, జంగయ్య యాదవ్, రాజు సురేందర్,గులమోహర్ కాలనీ వాసులు మోహన్ రావు,టివి రావు,నిరంజన్ రెడ్డి ,మల్లారెడ్డి, ఆనంద్ కుమార్, పెంటోజి, వెంకటేశ్వర్లు,ఎస్సీ ఎస్టీ జనచైతన్య వెల్ఫేర్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింహ, సత్యం, సుగుణ రావు,నాగన్న, తదితరులు పాల్గొన్నారు.





# అన్ని పార్టీలు 10 సీట్లు ఇవ్వాల్సిందే

**ఓయూ విద్యార్థి ఉద్యమకారుల డిమాండ్**

**ఓయూ,విశాలభారతి:** ఓయూ కేంద్రంగా ప్రత్యేక తెలంగాణ సాధన కోసం జరిగిన ఉద్యమంలో యూనివర్సిటీ విద్యార్థులు యావత్ తెలంగాణ విద్యార్థులను, ప్రజలను చైతన్యం చేసి ఉద్యమాన్ని ఉవెత్తిన తీసుకెళుతున్న క్రమంలో అనేక మంది విద్యార్థి ఉద్యమకారులు అరెస్టులకు, లాటిదెబ్బలకు సైతం ఎదురు నిలబడి పోరాటం చేస్తున్న క్రమంలో ఎంతోమంది విద్యార్థులకు తలలు పగిలి కాళ్లు చేతులు విరిగి నెత్తురులో ముద్దాయి చివరకు ఆత్మ బలిదానాలను చేసుకొని ప్రత్యేక రాష్ట్రంను సాధిస్తే ఆ సాధించిన రాష్ట్రంలో ఉన్న, పోరాటంలో ఉన్న విద్యార్థి ఉద్యమకారులకు ప్రభుత్వ పాలనలో తగిన ప్రాతినిధ్యం లేదు , పార్టీ శాఖలలో తగిన స్థానం లేదు విద్యార్థుల త్యాగాల పునాదుల మీద రాష్ట్రం వచ్చింది తద్వారా తెలంగాణ రాజకీయ పార్టీల రాష్ట్ర శాఖలు ఏర్పాటు అయ్యాయి. అంతేకాకుండా ఆనాడు తెలంగాణకు వ్యతిరేకంగా ఉన్న నాయకులకు ప్రభుత్వాల పాలనలో, పదవులలో ప్రముఖ స్థానం కల్పిస్తున్నాయి. ప్రత్యేక తెలంగాణలో దీన్ని బట్టి చూస్తే రాష్ట్ర సాధనలో త్యాగాలు ఒకరివి అయితే భోగాలు ఇంకొకరివైనాయి అని దీనిని ఉద్యమాల పోరుగడ్డ ఓయూ విద్యార్థి జాయింట్ యాక్షన్ కమిటీ ఖండిస్తుందన్నారు. తెలంగాణలోని అన్ని రాజకీయ పార్టీలు ఎమ్మెల్యే ,ఎంపీ , ఎమ్మెల్సీ టికెట్లు ఇచ్చే దగ్గరి నుండి నామినేటెడ్ పోస్టుల మరియు వారి పార్టీ పదవుల అవకాశాల వరకు విద్యార్థి ఉద్యమకారులకు ఇవ్వాలని, నూటికి నూరు శాతం త్యాగాలు చేసిన విద్యార్థి ఉద్యమకారులకు ఒక్క శాతం కూడా అవకాశాలు దక్కడం లేదు రాష్ట్ర సాధనలో ఒకానొక సందర్భంలో అందరూ చేతులెత్తేసిన, తెలంగాణ ఉద్యమాన్ని అణిచివేయాలని నాటి ఆంధ్ర పాలకులు కుట్ర చేసిన యావత్ విద్యార్థి లోకం తమ చదువులను పక్కనపెట్టి ప్రాణాలకు సైతం తెగించి కొట్లాడీ రాష్ట్రం సాధిస్తే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, వివిధ పార్టీల రాష్ట్ర శాఖలు పుట్టుకొచ్చి రాష్ట్రంలో రాజకీయాలు చేస్తున్నాయి. అందులో భాగంగానే ప్రత్యేక తెలంగాణలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి అన్నారు. సోమవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ విద్యార్థి సంఘాల ప్రతినిధులు పాల్గొని ప్రసంగించారు.

"ప్రభుత్వంలో, పార్టీలలో విద్యార్థి ఉద్యమకారులకు తగిన ప్రాతినిధ్యం ఇవ్వడం అంటే పోరాడి సాధించుకున్న తెలంగాణ ఉద్యమాన్ని గౌరవించినట్టు లేకుంటే 1200 మంది బలిదానాలను, ఉద్యమకారులను వారి త్యాగాలను అవమానపరిచినట్లే "అన్నారు. ఈ సందర్భంగా ఓయూ విద్యార్థి ఉద్యమకారుల రాజకీయ డిక్లరేషన్ చేశారు. వివిధ రాజకీయ పార్టీల ముందు కింది నాలుగు అంశాలు వారి రాజకీయ పరిశీలనలో ఉండాలని, తెలంగాణ సాధించిన విద్యార్థి ఉద్యమకారులకు ప్రతి రాజకీయ పార్టీ నుంచి 10 ఎమ్మెల్యే టికెట్లు, 2 ఎంపీ టికెట్లు ఇవ్వాలని, అన్ని పార్టీలు పార్టీ పదవులలో రాష్ట్ర, జిల్లా స్థాయిలో కీలకమైన పదవులు ఇవ్వాలని, ప్రభుత్వ పాలనలో 2 మంత్రి పదవులు, నామినేటెడ్ పదవులు ఇవ్వాలని, రాజకీయా పార్టీలు యువతకు తప్పనిసరిగా అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. లేదంటే బొంద పెడుతాం అంటూ హెచ్చరించారు.డా.రుద్రవరం లింగస్వామి అధ్యక్షతన రాజకీయ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించగ, ఈ కార్యక్రమంలో ఓయూ జెఎసి, టిఎస్ జెఎసి, విద్యార్థి ఉద్యమ నాయకులు డా.రుద్రవరం లింగాస్వామి, డా.నలిగంటి శరత్, రామారావు గౌడ్, కంచర్ల బద్రి, గాదె వెంకట్, పాల్వాయి నాగేష్,నెహ్రూ నాయక్, డా.మేడి రమణ , డా. మాండ్ల రవి, పూసల రమేష్, జంగిలి దర్శన్, ఎస్.నాగేశ్వర్ రావు, మిడతపల్లి విజయ్,దర్శనం జాన్, వలిగొండ నర్సింహ, అరుణ్ కుమార్,సుమంత్,ఉదయ్, మెరిగా సైదా బాబు, ప్రశాంత్ చిన్నా,సురేష్,పాల్గొన్నారు.

# పండిత్ దీన్ దయళ్ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన గౌరారం జగన్ గౌడ్

**మేడ్చల్,విశాలభారతి:** మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలో భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకొని బిజెపి మేడ్చల్ జిల్లా రూరల్ ఉపాధ్యక్షులు ఎల్లంపేట్ గౌరారం జగన్ గౌడ్ అధ్వర్యంలో పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన బిజెపి నాయకులు అనంతరం, మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ పండిత్ ధీనదయళ్ ఉపాద్యయ తోలి వరపు స్వయం సేవ స్వాయంక్ పూర్వ అధ్యక్షులు రాష్ట్ర దర్మ పంచా జన్య స్వదేశీ పత్రికల వ్యవస్థాపకులు, గ్రామీణాభివృద్ధి, స్వహలంభన దేశ ఆర్థిక



వ్యవస్థకు ములం అని చాటిచెప్పిన ఎకత్మంత మానవతా వాదం, సిద్దంథ సృష్టికర్తా మేధవి రచయిత, గొప్ప అదునిక వాది , మహనీయులు ఇలాంటి గొప్ప వ్యక్తి జయంతి కార్యక్రమాలు చేసుకోవడం మన అదృష్టంగా భావిస్తూ, అలాంటి మహనుభవుడి జీవితాన్ని తెలుసుకోని ఆయన అడుగుజాడల్లోప్రతి ఒక్కరూ నడావలని పిలుపు నిచ్చారు. మేడ్చల్ మున్సిపాలిటీ బిజెపి ప్రధాన కార్యదర్శి జాకట ప్రేమ్ దాస్, మున్సిపాలిటీ బిజెపి ఆర్గనైజింగ్ సెక్రటరీ లవంగ శ్రీకాంత్, జిల్లా బీజేవైఎం కార్యదర్శి రాఘవ రెడ్డి, మండల బిజెపి కార్యదర్శి మహేష్, మండల ఉపాధ్యక్షులు మల్లారెడ్డి, మున్సిపాలిటీ బీజేవైఎం అధ్యక్షులు వంశీ వంజరి, మున్సిపాలిటీ బిజెపి నాయకులు మండల శ్రీనివాస్, నర్సింహా, స్వామి, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయులు వృత్తి పట్ల నిబద్ధతతో ఉండాలి

**డా.విజయ**

**ఓయూ,విశాలభారతి:**ఆంధ్ర మహిళా సభ కాలేజ్ ఆఫ్ టీచర్ ఎడ్యుకేషన్ లో సోమవారం పూర్వ ప్రాథమిక విద్యా అనే అంశం పైన ఉపన్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా లెక్చరర్ ఇన్ ఫెడరేషన్ యూనివర్సిటీ ఆస్ట్రేలియా డాక్టర్ విజయ తాటినేని హాజరై మాట్లాడుతూ. పూర్వ ప్రాథమిక విద్య బోధనలో టి వారి యొక్క ప్రాముఖ్యతను మరియు ప్రతి యొక్క ఉపాధ్యాయునికి వారి యొక్క వృత్తి పట్ల నిబద్ధత మరియు అభిరుచి కలిగి ఉండాలన్నారు. తరగతి గదిలో ప్రతి ఒక్క విద్యార్థి కూడా ఒక ప్రత్యేకతను కలిగి ఉంటారని చెప్పారు.ఈ కార్యక్రమంలో కళాశాల చైర్పర్సన్ ప్రొ. వి. సుధాకర్, కళాశాల కార్యదర్శి వాణి, డాక్టర్ లక్ష్మీ, చైర్పర్సన్ ఎస్ .ఆర్ .సి .ఈ .సి. ఈ కమలా, కరస్పాండెంట్ ఎస్ .ఆర్ .సి .ఈ .సి. ఈ మరియు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. జి ఇందిరా అధ్యాపక బృందము, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎఎంఎస్ వార్షిక జనరల్ బాడీ సమావేశం

**ఎకౌంట్స్ పై చర్చ**

**ఓయూ,విశాలభారతి:** దుర్గాబాయి దేశ్ముఖ మహిళా సభ యొక్క వార్షిక జనరల్ బాడీ సమావేశం డి డి ఏ ఎం ఎస్ అకాడమిక్ ఆవరణలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిడిఏఎంఎస్ ప్రెసిడెంట్ ఎన్. ఉషా రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ జి ఎల్ కె దుర్గా, జనరల్ సెక్రెటరీ డాక్టర్ లలితా కామేశ్వరి, అడిషనల్ సెక్రటరీ శ్రీ రంగనాథ్, మరియు ఏఎంఎస్ లైఫ్ మెంబర్స్ హైదరాబాద్ మరియు చెన్నై నుండి ఈ సమావేశంలో పాల్గొన్నారు .ఈ సమావేశంలో వార్షిక నివేదికను మరియు వార్షిక ఎకౌంట్స్ గురించి చర్చించారు.









# అంగన్వాడి కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

- సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎర్ర అశోక్
- అంగన్వాడీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

**మేడ్చల్ ,విశాలభారతి:**అంగన్వాడీల సమస్యలను పరిష్కరించకుండా పోలీసులను ప్రయోగించి ఉద్యమాన్ని నిరుగారిచే ప్రయత్నం చేస్తున్న ప్రభుత్వ నిర్ణయం కార్మికుల హక్కులను హరిస్తున్నట్టు సిఐటియు మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఎర్ర అశోక్ అన్నారు. అంగన్వాడీల 15వ రోజు సమ్మెలో భాగంగా మేడ్చల్ మండల్ పరిషత్ కార్యాలయ ఆవరణలో సోమవారం అంగన్వాడీ టీచర్లు, ఆయాలు సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎర్ర అశోక్ మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లను పర్మినెంట్ చేయాలని పెన్షన్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు 10 లక్షలు ఆయాలకు 5 లక్షలు ఇవ్వాలని జీతంలో సగం పెన్షన్ గా నిర్ణయించి ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ చెల్లించాలని ఈ నెల 11 వ తేదీ నుండి అంగన్వాడీ టీచర్లు, ఆయాలు నిరవధిక సమ్మె చేస్తున్నారు. దీన్ని జీర్ణించుకోలేని ప్రభుత్వం అంగన్వాడీలను భయభ్రాంతులకు గురిచేసి సమ్మె విచ్చిన్నానికి కుట్ర చేస్తుందని. అంగన్వాడి సెంటర్ల తాళాలు పగలగొడుతున్నారు. సమ్మెను నిర్వీర్యం చేసేందుకు పోటీగా ఇతర శాఖలో ఉన్న ఉద్యోగులను ఐకెపి వివోఏలను ఆశా వర్కర్లను ఆర్పీలను పంచాయతీ కార్యదర్శులను ఉపయోగించి అంగన్వాడి సెంటర్లు బలవంతంగా నడిపే ప్రయత్నం చేస్తున్నారని దీన్ని రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం చేసే కుట్రలను తిప్పి కొట్టాలని సిఐటియు ప్రజలకు విజ్ఞప్తి చేస్తుంది. ఈ రాష్ట్రంలో ఉన్న మొత్తం కార్మిక వర్గం అంగన్వాడీల పోరాటానికి అండగా నిలవాలని సిఐటియు పిలుపునిస్తుందన్నారు. ఈ రాష్ట్రంలో ఉన్న అంగన్వాడీ టీచర్లు ఆయాలు ప్రభుత్వానికి ముందే నోటీసులు ఇచ్చి తర్వాత సమ్మెలోకి వెళ్లారు. సమ్మెకు ముందు అనేకసార్లు ప్రభుత్వానికి ఐసిడిఎస్ అధికారులకు ఓపికగా తన గోడు చెప్పుకున్నారు. సమస్యల పరిష్కారం కోసం గతంలో కూడా అనేక పోరాటాలు చేశారు ఆగస్టు 18న స్వయంగా ఐసిడిఎస్ మంత్రి అంగన్వాడి సంఘాలతో చర్చలు జరిపారు. అయినా నిర్దిష్టమైన హామీ ఇవ్వలేదు. మంత్రి హామీ మేరకు సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేశారు. ఆగస్టు 25న ప్రభుత్వం ఇచ్చిన హామీలకు భిన్నంగా రిటైర్మెంట్ బెనిఫిట్స్ సగం తగ్గించి టీచర్లకు లక్ష రూపాయలు ఆయాలకు 50,000 ప్రకటించిందని ఇతర సమస్యలేని పరిష్కారం చెప్పలేదని అందువలన రాష్ట్రంలో అంగన్వాడీలు నిరవధిక సమ్మె చేస్తున్నారుని అన్నారు. నేటికీ సామరస్యంగా ప్రజాస్వామ్య పద్ధతిలో సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అంగన్వాడి కార్మికుల సమస్యను పరిష్కరించకుంటే ఈ తెలంగాణ ఉద్యమాలకు, పోరాటాలకు పురిటి గడ్డ అంగన్వాడీల పోరాటాన్ని కచ్చితంగా కొనసాగిస్తామని హెచ్చరిస్తున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు బి.లింగస్వామి, లక్ష్మయ్య, అంగన్వాడీ టీచర్స్ నాయకురాలు టి.శ్రీలత, విజయలక్ష్మి, సుధా, అతియ, సుల్తానా, రమాదేవి, శోభ, పద్మ, నాగరాణి, తదితరులు పాల్గొన్నారు.




# 'సమస్యల పరిష్కారంలో సర్కార్ విఫలం'

**తుర్కయంజాల్, విశాలభారతి:** ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించడంలో కేసీఆర్ సర్కార్ పూర్తిగా విఫలమైందని సీఐటీయూ నాయకులు బుగ్గరాములు విమర్శించారు. తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఇబ్రహీంపట్నం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆశా వర్కర్లు సమ్మెకు దిగారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బుగ్గరాములు మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటుతో ఆశా వర్కర్ల జీవితాలు మారతాయనుకుంటే... ఆశించిన ఫలితం రాలేదని వాపోయారు. ఆశాలకు ఫిక్స్‌డ్ వేతనాలు ఇవ్వకుండా, పారితోషికాలతో పనిచేయించుకోవడం దారుణమన్నారు. ఆశాల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వారికి కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలన్నారు. ప్రజల ఆరోగ్యాలను కాపాడే ఆశాల ఎలాంటి ఆరోగ్య భద్రత లేదని, వారికి ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సౌకర్యాలను కల్పించాలన్నారు. సమస్యలు పరిష్కరించాలని అనేక దఫాలుగా ఆందోళనలు చేసినా ప్రభుత్వం పట్టించుకోలేదని, అందుకే సమ్మెబాట పట్టాల్సిన దుస్థితి దాపురించిందన్నారు. ఆశా వర్కర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలని, లేదంటే రాష్ట్ర వ్యాప్త ఆందోళనలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చంద్రకళ, మరియమ్మ, సుకన్య, మణెమ్మ, లావణ్య, రమాదేవి, లలిత, నాగమణి, భాగ్యలక్ష్మి, సునీత, కవిత, భాగ్య, అమృత, జయమ్మ, ఫరీదా బేగం, సబిత, రాణి, అనిత, సరిత తదితరులు పాల్గొన్నారు.

# ఓయూలో ఘనంగా ప్రపంచ పార్మసిస్టు దినోత్సవం

## అవగాహన ర్యాలీ

**ఓయూ,విశాలభారతి:** ఆరోగ్య సంరక్షణకి ఫార్మాసిస్ట్ లు చేస్తున్న కృషికి గౌరవార్థంగా ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 25న, ప్రపంచ ఫార్మాసిస్ట్ దినోత్సవాన్ని జరపుకుంటున్నాము అని టిపిపిఎ నేతలు అన్నారు.సోమవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట తెలంగాణ పార్మసి ప్రొపెషనల్ అసోసియేషన్ ( టిపిపిఎ ), ఆధ్వర్యంలో ప్రపంచ పార్మసిస్టు దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య రంగానికి ఫార్మాసిస్ట్ లు అందించే సేవలపై, ఫార్మాసిస్ట్ ల వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమలను నిర్వహించారు. "ఫార్మసీ ఆరోగ్య వ్యవస్థలను బలోపేతం చేస్తుంది" అనే నినాదాలతో 2023 ఫార్మాసిస్ట్ దినోత్సవాన్ని తెలంగాణ



ఫార్మసీ ప్రొఫెషన్ అసోసియేషన్ (TPPA) ఆధ్వర్యంలో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. వైద్య రంగంలో గత కొన్ని సంవత్సరాలుగా పార్మసిస్టు లు అందిస్తున్న సేవాలు,వారి కృషి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో TPPA అధ్యక్షులు పార్వతి భాస్కర్,ప్రధాన కార్యదర్శి సాయి యాదవ్, ఉపాధ్యక్షులు షైనీ, చిలుకూరు బాలాజీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ మేనేజ్మెంట్ పుల్లా రమేష్ బాబు, ఎం.నరసింహ రెడ్డి, మధు సుధన్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా.చంద్రశేఖర రావు బారు, యచ్ ఓ డి ఇంద్ర ప్రియదర్శిని, ఫార్మసీ విద్యార్థులు సాగర్,నాగార్జున్ రెడ్డి, కొటేశ్వర్, రాజు, రవీందర్ రెడ్డి, రవి కుమార్, పాల్గొన్నారు.



# విగ్రహ ఏర్పాటు పనులను నిలిపివేయాలి

## మున్సిపల్ కమిషనర్ కి బిజెపి నాయకుల వినతిపత్రం అందజేత

**మేడ్చల్, విశాలభారతి:** గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో పెరుగుతున్న జనాభా దృష్ట్యా నిత్యం రద్దీగా ఉండే మున్సిపాలిటీ చౌరస్తాలో విగ్రహాలను పెట్టడం వలన ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతూ, ప్రమాదాలకు గురైతున్నారని బిజెపి అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి అన్నారు. చిన్నగా ఉన్నటువంటి చౌరస్తాలో విగ్రహాలకు మున్సిపల్ నుండి అనుమతి ఇవ్వకుండా ఉండలని మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం అందజేసిన మున్సిపల్ బీజేపీ నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కార్యాలయం ముందు ఏర్పాటు చేస్తున్న విగ్రహ నిర్మాణ పనులను వెంటనే నిలిపివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ బిజెపి అధ్యక్షులు ఉషిగారి శ్రీనివాస్ ముదిరాజ్, కౌన్సిలర్ అమరం సరస్వతి, బిజెవైయం జిల్లా అధికార ప్రతినిధి కావేరి శ్రీధర్ ముదిరాజ్, బిజెవైయం మున్సిపాలిటీ ప్రధానకార్యదర్శి సుంకు నవీన్ కుమార్ ముదిరాజ్, బిజెపి నాయకులు మలిగే శ్రీకాంత్, డేనియల్, విరాట్ తదితరులు పాల్గొన్నారు.

# హ్యాపీ టాట్స్ కిడ్స్ ప్లైస్కూల్..



## ప్రారంభించిన డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్

**మేడిపల్లి,విశాలభారతి:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 17th వార్డులో హ్యాపీ టాట్స్ కిడ్స్ ప్లై స్కూల్ నూ ప్రారంభించిన గౌరవ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్. ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం పేరెంట్స్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అంబులెన్స్ లో ప్రసవం తల్లి బిడ్డ క్షేమం

**మేడ్చల్, విశాలభారతి:** గుండ్ల పోచంపల్లి మున్సిపల్ చెందిన రాజేశ్వరి వయస్సు (23) పురిటి నొప్పులు రావడంతో ఆమె భర్త పంచారం 108 అంబులెన్స్ కు సోమవారం ఉదయం 9:12 నిమిషాలకు సమాచారం అందించగా 108 సంబంధించిన సిబ్బంది ఈఎంటి సీతారాం మరియు పైలెట్ మోహన్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని గర్భిణీని ఆసుపత్రికి తరలించే మార్గమధ్యంలో అయోధ్య ఎక్స్ రోడ్ వద్ద రాజేశ్వరికి పురిటి నొప్పులు అధికమవడంతో ఈఎంటి సీతారాం ఆమెకు ఉదయం తొమ్మిది గంటల 40 నిమిషాల సమయంలో ఈఆర్ సిపి డాక్టర్ అన్వేష్ సూచనలతో అంబులెన్స్ లో ప్రసవం చేయడం జరిగిందని రాజేశ్వరి పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చిందని తల్లి బిడ్డ ఇద్దరు క్షేమంగా ఉన్నారని ఇఎంటి సీతారాం తెలిపారు. ప్రసంగం జరిగిన అనంతరం తల్లి బిడ్డలను మేడ్చల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని




ఈఎంటి సీతారం తెలిపారు. రాజేశ్వరి కుటుంబ సభ్యులు అంబులెన్స్ సిబ్బంది ఏంటి సీతారాం మరియు పైలెట్ మోహన్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేసినట్టు తెలిపారు






# గీతంలో ఘనంగా ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవం

**పటాన్‌చెరువిశాలభారతి:** గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ, హైదరాబాద్ లో ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవం 2023ని పురస్కరించుకుని 'ఆరోగ్య వ్యవస్థలను మెరుగుపరచడంలో ఫార్మసిస్టుల పాత్ర' అనే అంశంపై ఒకరోజు జాతీయ సింపోజియాన్ని సోమవారం నిర్వహించారు. ఫార్మాకోవిజిలెన్స్ వారోత్సవాలను కూడా ఈ సందర్భంగా జరుపుకున్నారు. ప్రపంచ ఆరోగ్యాన్ని పెంపొందించడంలో గణనీయమైన కృషిచేసిన ఫార్మసిస్టులను గౌరవించేందుకు ప్రతియేటా సెప్టెంబర్ 25న ప్రపంచ ఫార్మసిస్ట దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా హెటిరో డ్రగ్స్ సీడీఎంఏ ఫార్మకోవిజిలెన్స్ గ్లోబల్ హెడ్ డాక్టర్ వె.శ్రీధర్ రెడ్డి, డైనోసోల్ రీసెర్చ్ వ్యవస్థాపకుడు, ముఖ్య కార్యనిర్వహణాధికారి సి.ఎస్.ముజీబుద్దీన్ పాల్గొని, వర్ధమాన ఫార్మసిస్టులకు సరిశ్రమని విలువైన అంతరస్థులను అందించారు. ఫార్మసిస్ట్ సమగ్రాభివృద్ధి ప్రాముఖ్యతను డాక్టర్ శ్రీధర్ రెడ్డి నొక్కి చెప్పారు. చదివే పాఠ్యాంశాలపై పట్టు సాధించి, పరిశోధనా పత్రాలు ప్రచురించడంతో పాటు నూతన ఆవిష్కరణలు చేయాలని సూచించారు. పరిశ్రమ, చికిత్సా రంగాలపై విద్యార్థులు దృష్టి పెట్టాలని, ఆయా సంస్థలను అర్థం చేసుకుని, ఆధునికతను అందిపుచ్చుకోవా అన్నారు. ఔషధ పరిశ్రమ వృద్ధి సామర్థ్యం గురించి చెబుతూ, 2030 నాటికి ఆ పరిశ్రమ విస్తరణ 130 కోట్లకు పెరుగుతుందని ముజీబుద్దీన్ అంచనా వేశారు. క్లినికల్ డేటా సైన్స్, మెడికల్ మానిటరింగ్, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్, కృత్రిమ మేథ ఆధారిత క్లినికల్ డేటా అనలిటిక్స్ వంటి రంగాలలో పెరుగుతున్న అవకాశాలతో పాటు ఫార్మసిస్ట్ నిర్వహించాల్సిన వివిధ నిధులు, పెంపొందించుకోవాల్సిన సామర్థ్యాలను ఆయన వివరించారు. తొలుత, అతిథులు ఇద్దరినీ ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ స్వాగతించి, సత్కరించారు. పోజియం నిర్వాహకురాలు డాక్టర్ హెమ వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది. డాక్టర్ శ్రీకాంత్ పాడిన అన్నమయ్య కృతి, స్వప్నిక నృత్యం ఆహూతులను మంత్రముగ్ధులను చేశాయి. పోస్టర్, వంటల పండగ, నృత్యం, వృక్ష్మత్వం, క్విజ్, క్రీడా పోటీల విజేతలకు బహుమతి ప్రదానం చేశారు.



# రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులుగా కొండకల్ ఆనంద్ కుమార్ నియామకం

**శేరిలింగంపల్లి విశాల భారతి:** రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులుగా కొండకల్ ఆనంద్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ అధ్యక్షులు సామ రంగారెడ్డి, మాధాపూర్ డివిజన్ కొండకల్ ఆనంద్ కుమార్ కు నియామకపత్రాన్ని సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆనంద్ కుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ అవకాశం కల్పించిన రంగారెడ్డి అర్బన్ బీజేపి జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డికి,శేరిలింగంపల్లి అసెంబ్లీ బీజేపీ రాష్ట్ర జిల్లా, అసెంబ్లీ,డివిజన్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో బీజేపి బలపడే విధంగా తన వంతు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శి కైతాపురం జితేందర్, బీజేపి నాయకులు దినేష్ , విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# హైదర్ నగర్ డివిజన్ సమస్యలు పరిష్కరిస్తా

**-నాలా అవుట్లెట్ పనులను పరిశీలించిన కార్పొరేటర్ శ్రీనివాసరావు**



**శేరిలింగంపల్లివిశాల భారతి:** హైదర్ నగర్ డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలను తెలుసుకుని ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ఎల్లవేళలా ముందు ఉంటానని స్థానిక కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు అన్నారు.హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని రాం నరేష్ నగర్,హైదర్ నగర్ చెరువు నాలా ఔట్ లెట్ సమస్యపై స్థానికుల విజ్ఞప్తి మేరకు జిహెచ్ఎంసి అధికారులు స్థానికులతో కలిసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పర్యటించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ రాం నరేష్ నగర్, హైదర్ నగర్ నాలా ఔట్ లెట్ సమస్యకు శాశ్వత పరిష్కారం త్వరలోనే చూపుతామని ,ఔట్ లెట్ సరిగ్గా లేకపోవడం వలన వర్షకాలంలో చెరువు నిండి లోతట్టు కాలనీలు ముంపుకు గురవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.దీనికి శాశ్వత పరిష్కారంగా ఔట్ లెట్ సమస్యను త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడలని,డ్రైనేజి మ్యాన్ హోల్ లను మరమ్మత్తులను చేపట్టి ఇబ్బంది లేకుండా చూడలన్నారు.ఇరిగేషన్, జిహెచ్ఎంసి అధికారులు కలిసి సమన్వయంతో పనిచేయాలని సూచించారు.గతంలో వర్షాలకు లోతట్టు కాలనీలు, జలమయమై నీట మునిగాయన్నారు.చెరువు కట్టను పునరుద్ధరించామని మళ్ళీ అలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా అన్ని రకాల చర్యలను తీసుకోవాలని అధికారులకు తెలియజేసారు. రాం నరేష్ నగర్, హైదర్ నగర్ లో రోడ్లు,డ్రైనేజి వంటి మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక దృష్టి సారించామన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు ఏఈ రాజీవ్, మేనేజర్ ప్రశాంతి, వర్క్ ఇన్స్పెక్టర్ మహాదేవ్ డివిజన్ ఉపాధ్యక్షుడు పోతుల రాజేందర్,కాలనీ వాసులు నక్క శ్రీనివాస్,వెంకటయ్య యాదవ్, సత్యనారాయణ, కృష్ణా రెడ్డి, చాట్ల రవి, పర్వీన్ సుల్తానా, మాధవి,తదితరులు పాల్గొన్నారు.



# శిల్పారామం లో ఆకట్టుకున్న కూచిపూడి నృత్య ప్రదర్శన

**శేరిలింగంపల్లి విశాల భారతి :** మాదాపూర్ లోని శిల్పారామం లో బీహార్ కనెక్ట్ చేనేత హస్తకళా మేళ నేటితో ముగిసింది.సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా సోమవారం దొడ్డ బాలాజీ శిష్య బృందంచే కూచిపూడి నృత్య ప్రదర్శన వీక్షకులను ఎంతగానో అలరించింది.అందులో ముఖ్యంగా మూషిక వాహన, లింగాష్టకం,త్యాగరాజ కీర్తన, గణేశా వందనం,గణేశా పంచరత్న,దశావతర శబ్దం, మహిషాసుర మర్దిని, బృందావన తిల్లాన,కళింగ నర్తన తిల్లాన,అన్నయ్య పద నర్తన జతిస్వరం,రామాయణ శబ్దం,అన్నమాచార్య కీర్తన, లింగాష్టకం,గం గం గణపతి, మొదలైన అంశాలను అనన్య , శాన్వి,చరిష్మా,నిత్యా,సుజనశ్రీ, మాన్విత,వేదం రెడ్డి,లౌక్య, హంసిని, వందన లక్ష్మి,సత్య కుమారిలు ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శన చూపరులను కనిపించేశాయి.

# ప్రజలందరూ ఆయు ఆరోగ్యాలతో ఉండాలి

**అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్ కౌడే మహేష్**



**మేడ్చల్,విశాలభారతి:** మేడ్చల్ మున్సిపాలిటీ 23వ వార్డు పరిధిలోని మర్రి రాంరెడ్డి అపార్ట్ మెంట్ బిల్డింగ్ లో విష్వనేత్ర యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో మేడ్చల్ 23వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ మాట్లాడుతూ 23వ వార్డు పరిధిలో ప్రతిష్ఠించిన వినాయక నిమర్జన కార్యక్రమంలో మరియు పూజ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి పూజలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి మేడ్చల్ మున్సిపల్ ప్రజలందరూ ఆయు ఆరోగ్యాలతో ఉండాలని వేడుకున్నానని కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విష్వనేత్ర యూత్ అసోసియేషన్ సభ్యులు శ్రావణ్, సర్వనన్, బలరాం, గోవింద్, చంద్రశేఖర్, శివ రాకేష్, సాయి కుమార్, మనోజ్, గోపి, సంతోష్, హరీష్, మాధవ్, శివ శంకర్, హరీష్, సతీష్, మనోజ్, మణికంఠ, మనోహర్, మనీష్, రాఘువ, ప్రమోద్, నిఖిల్, మణికంఠ, ప్రశాంత్,భవాని శంకర్, కీర్తి, విశ్వనాథ్ మేడ్చల్ పట్టణ పుర ప్రముఖులు,మహిళలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కౌన్సిలర్లు స్వామి యాదవ్ ఉమా నాగరాజు

**మేడ్చల్ ,విశాలభారతి:** మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని ఎన్జీవోస్ కాలనీ 5 మరియు 16 వార్డులో ఏడు లక్షల రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు కౌన్సిలర్లు స్వామి యాదవ్ మరియు ఉమా నాగరాజు కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని వార్డులో ఇలాంటి సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ విగ్నేష్, వార్డు అధికారి శ్రీనివాస్, నాయకులు కమురుద్దీన్, భారీ, బాల మల్లేష్ యాదవ్, బాలరాజ్, సతయ్య, రమణా, ఇమ్రాన్, లక్ష్మీ, వసంత, బాలమణి, లలిత, శిరీష, నర్సింహా గౌడ్,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# సత్యనారాయణ ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాన్ని తిరస్కరించడం సరికాదు

**నవభారత్ నిర్మాణ్ యువసేన అధ్యక్షుడు మెట్టు శ్రీధర్**




**పటాన్ చెరువిశాలభారతి :** సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే కే సత్యనారాయణ ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాన్ని గవర్నర్ తిరస్కరించడం సరైన నిర్ణయం కాదని నవభారత్ నిర్మాణ్ యువసేన అధ్యక్షుడు మెట్టు శ్రీధర్ అన్నారు. సంగారెడ్డి నియోజకవర్గానికి సేవలందించి, అభివృద్ధి చేసిన నాయకుడు సత్యనారాయణ అని చెప్పారు. నిత్యం ప్రజల్లో ఉండే మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ 20 సంవత్సరాలుగా ఎటువంటి పదవి లేకుండా కార్మిక నాయకుడిగా, మాజీ శాసన సభ్యులుగా ప్రజలకు సేవలందిస్తున్నారని తెలిపారు. అలాంటి వ్యక్తికి ఎమ్మెల్సీగా నామినేట్ చేస్తే గవర్నర్ తిరస్కరించటం సరైన నిర్ణయం కాదని అన్నారు. ప్రజలకు అవసరమైన మెట్రో రైల్ కోసం అలుపెరగని పోరాటం చేశారని, నేషనల్ హైవే సాధించడం, ఎంతో మంది యువతకు స్థానిక కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించిన వ్యక్తి అని మెట్టు శ్రీధర్ పేర్కొన్నారు. గతంలో గవర్నర్లు రాజకీయ పరమైన నాయకులను క్యాబినేట్ నిర్ణయం మేరకు నామినేట్ చేసారని మెట్టు శ్రీధర్ గుర్తు చేసారు. గవర్నర్ తన నిర్ణయం పై పునరాలోచించుకోవాలని మెట్టు శ్రీధర్ కోరారు.

# గణేశుడి లడ్డూ దక్కించుకున్న కృష్ణారెడ్డి

**ఐనోల్ గ్రామంలో రూ.6 లక్షల 56 వేలు పలికిన లడ్డూ**



**పటాన్ చెరువిశాలభారతి:** పటాన్ చెరువు మండలం ఐనోల్ గ్రామంలో నిర్వహించిన వేలం పాటలు కృష్ణారెడ్డి, ప్రసన్న గణేశుడి లడ్డూ దక్కించుకున్నారు. ఐనోల్ గ్రామ పరిధిలోని మల్లికార్జున యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. సోమవారం సాయంత్రం గణేష్ మండపం వద్ద లడ్డు ప్రసాదం పాటను నిర్వహించారు. పోటాపోటీగా సాగిన వేలంలో ఐనోల్ గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి, ప్రసన్న రూ.6 లక్షల 56 వేల కు లడ్డూను సొంతం చేసుకున్నారు. లడ్డును దక్కించుకున్న వారిని యూత్ సభ్యులు సన్మానించి, లడ్డు ప్రసాద్ అందజేశారు. ఈ కార్యక్రమంలో శివారెడ్డి, హర్షవర్ధన్, మధు శ్రీకాంత్ మహేందర్ రెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయకు 'గడీల' ఘన నివాళి

**పటాన్ చెరువిశాలభారతి:** బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడీల శ్రీకాంత్ గౌడ్ పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయకు ఘన నివాళులర్పించారు. పటాన్ చెరు ఇస్నాపూర్ లోని తన కార్యాలయంలో పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా అయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ గొప్ప దేశభక్తులని కొనియాడారు. గ్రామీణ అభివృద్ధి స్వావలంబన దేశ ఆర్థిక వ్యవస్థకు మూలమని చాటిచెప్పిన మహనీయుడు అని ఆయన అన్నారు. బిజెపి సంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు మధుకర్ రెడ్డి, ఓబీసీ మోర్చా పటాన్ చెరు మండల అధ్యక్షుడు నరేందర్ గౌడ్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు జోగు ధన్ రాజ్, యస్.ఆర్.కే యువసేన సభ్యులు షఫీ, దుర్గా సాయి, క్రిష్ణ, చందు, అజయ్, సాయి, తదితరులు పాల్గొన్నారు.





# రూ.14 కోట్లతో గుమ్మడిదల సమగ్ర అభివృద్ధి

- **ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
- **కుల సంఘాల ఆత్మగౌరవ భవనాల ప్రారంభం**
- **త్వరలోనే నిరుపేదలకు 75 గజాల ఇళ్ల స్థలాల పంపిణీ**

**పటాన్ చెరు(గుమ్మడిదల)విశాలభారతి :** మండల కేంద్రమైన గుమ్మడిదల గ్రామాన్ని 14 కోట్ల రూపాయలతో సమగ్ర అభివృద్ధి చేయడంతో పాటు, కుల సంఘాల ఆత్మగౌరవ భవనాలకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం అందించే నిధులతోపాటు సిఎస్ఆర్ నిధులతో శరవేగంగా అభివృద్ధి పనులు కొనసాగిస్తున్నామని తెలిపారు.

మండల కేంద్రమైన గుమ్మడిదలలో కోటి రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన బ్రాహ్మణ సంఘం, విశ్వకర్మ సంఘం, నాయి బ్రాహ్మణ సంఘం, యాదవ సంఘం, మాల సంఘం ఆత్మగౌరవ భవనాలను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి సోమవారం ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. జివిఆర్ ఎంటర్ప్రైజెస్ సంస్థ సౌజన్యంతో కోటి 25 లక్షల రూపాయలు, హానర్ ల్యాబ్ సంస్థ సౌజన్యంతో 15 లక్షల రూపాయలతో నిర్మించతలపెట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన గ్రామీణ ప్రాంతాలను నేడు అభివృద్ధికి ప్రతీకలుగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ గుమ్మడిదల గ్రామం అన్నారు. గత పది సంవత్సరాల కాలంలో 14 కోట్ల రూపాయలతో సమగ్ర అభివృద్ధి చేపట్టామని తెలిపారు. కుల సంఘాలకు ఆత్మగౌరవ భవనాలు నిర్మిస్తూ వారి అభ్యున్నతికి తోడ్పాటు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందించే నిధులతోపాటు జీవీఆర్ ఎంటర్ప్రైజెస్ సౌజన్యంతో కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. కుల సంఘాల ఆత్మగౌరభవన నిర్మాణాలకు 30 లక్షల రూపాయల సొంత నిధులు అందించినట్లు తెలిపారు. గ్రామాలలో సుంతింటి కలని సహకారం చేసేందుకు నిరుపేదలకు 75 గజాల ఇళ్లస్థలం అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, జడ్పిటిసి కుమార్ గౌడ్, గ్రామ సర్పంచ్ నరసింహారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, సురేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులు, వివిధ సంఘాల అధ్యక్షులు, కుల సంఘాల ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ హుస్సేన్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# 'ప్రతి ఒక్కరూ భక్తి భావం కలిగి ఉండాలి'

**తుర్కయంజాల్, విశాలభారతి:** ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన, భక్తి భావం కలిగి ఉండాలని డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య సూచించారు. తుర్కయంజాల్‌లోని ఏవీనగర్, ఎవర్‌గ్రీన్ యూత్ అసోసియేషన్లు నెలకొల్పిన గణనాథులను సత్తయ్య సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాలు ప్రశాంతతకు నిలయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుండా ధన్‌రాజ్, ఆర్ల కృష్ణ, మేతరి శంకర్, నల్లవెల్లి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వ మతాలకు సమ ప్రాధాన్యత

- **ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
- **మసీదు నిర్మాణానికి రూ.50 లక్షల రూపాయల విరాళం**
- **వాణి నగర్ కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.10 లక్షల విరాళం**



**పటాన్ చెరు(అమీన్ పూర్)విశాలభారతి :** కుల మతాలకు అతీతంగా అన్ని ప్రార్థన దేవాలయాల అభివృద్ధికి, నూతన నిర్మాణాలకు గూడెం మహిపాల్ రెడ్డి విరాళాల పరంపర కొనసాగుతూనే ఉంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని రెండో వార్డులో మున్సిపల్ కార్యాలయం సమీపంలో నూతనంగా నిర్మించిన మస్జిద్‌ఏ అమీనా అలంగీర్ నిర్మాణానికి గతంలో ఇచ్చిన హామీ మేరకు మొదటి విడతగా 20 లక్షల రూపాయలు అందించగా, సోమవారం మరో 30 లక్షల రూపాయలు అందించినట్లు తెలిపారు. భవిష్యత్తులోను మసీదు అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గం వ్యాప్తంగా ఇప్పటివరకు 175కు పైగా నూతన దేవాలయాలు, వందకు పైగా మసీదులు, చర్చిలు సొంత నిధులతో నిర్మించినట్లు తెలిపారు. నియోజకవర్గంలో మత సమరసాన్ని పెంపొందిస్తూ అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం వాణి నగర్ కాలనీలో నూతనంగా నిర్మించనున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 10 లక్షల రూపాయల విరాళాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మసీదు కమిటీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.





# కమ్యూనిటీ సీసీ కెమెరాలతో మరింత భద్రత

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- జయలక్ష్మి నగర్ ఫేజ్ 4 కాలనీలో సీసీ కెమెరాలు ప్రారంభం
- సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

**పటాన్ చెరు(అమీన్ పూర్)విశాలభారతి:** పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఏర్పాటవుతున్న నూతన కాలనీలలో భద్రతను పెంచడంలో కమ్యూనిటీ సీసీ కెమెరాలు ఎంతగానో ఉపకరిస్తాయని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని జయలక్ష్మి నగర్ ఫోర్త్ ఫేజ్ కాలనీలో సొంత నిధులతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆదివారం సాయంత్రం స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించారు. అనంతరం మండే మార్కెట్ చాకలి ఐలమ్మ విగ్రహం నుండి జయలక్ష్మి నగర్ వరకు సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..నేరాల నియంత్రణతో పాటు నేరగాళ్లను గుర్తించటంలో సీసీ కెమెరాలు పోలీసు శాఖకు కీలకంగా ఉపయోగపడుతున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ప్రతి సీసీ కెమెరాను అనుసంధానం చేసి భద్రతాపరమైన సమస్యలు తలెత్తినప్పుడు క్షణాల్లో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకునేలా నూతన విధానాన్ని అమలులోకి తీసుకొని వచ్చిందని తెలిపారు. అనంతరం మున్సిపల్ పరిధిలోని వివిధ కాలనీలలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.



# 29న అభివృద్ధి పనులు ప్రారంభం

**రామచంద్రపురం కార్పొరేటర్ పుష్ప నగేష్**

**పటాన్ చెరువిశాలభారతి:** ఈనెల 29వ తేదీన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేతుల మీదుగా డివిజన్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాలు చేపడుతున్నట్టు రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్ప నగేష్ తెలిపారు. డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీ వార్డ్ కార్యాలయంలో ఈ నెల 29న జరగనున్న కార్యక్రమం సందర్భంగా ఇంజనీరింగ్ విభాగం డీఈ నరేందర్, ఏఈ ప్రభుతో కార్పొరేటర్ పుష్ప సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి హాజరయ్యే కార్యక్రమం పై అధికారులతో చర్చించారు. అనంతరం సాయి నగర్ కాలనీలో కార్పొరేటర్ పుష్ప పర్యటించారు. సుమారు 50 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్ పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, సీఎం మల్లేష్, ప్రీతీ గౌడ్, అర్చన, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు బహుమతులు అందజేత

**పటాన్ చెరువిశాలభారతి:** ఇస్నాపూర్ జిల్లా పరిషత్ హై స్కూల్ లోని 6 నుంచి 10వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. హాజరు శాతము, చదువు, క్రీడలు, చేతిరాతలలో ప్రతిభా కనబరిచిన 25.మంది విద్యార్థులకు టిఫిన్ బాక్స్ లు బహుమతిగా పంపిణీ చేశారు. ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ ఉద్యోగి గణేష్ సహకారంతో తెలంగాణ మస్కులర్ డిస్ట్రఫీ అసోసియేషన్ రాష్ట్రా ప్రధాన కార్యదర్శి మడపతి రవికుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఇంచార్జ్ హెచ్ఎం దిగంబరావ్ పాటిల్, స్కూల్ టీచర్ సుందర్ రావు, శివకుమారి తదితరులు పాల్గొన్నారు.






# హెచ్ఎంటి కాలనీ గణనాథునికి దర్శించుకున్న మైనంపల్లి


**సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రతిరోజు సందడి వాతావరణం.**

**హైదరాబాద్,విశాల భారతి:** వినాయక నవరాత్రులను పురస్కరించుకొని అల్వాల్ లోని రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ హెచ్ఎంటి ఆఫీసర్స్ కాలనీ ఆధ్వర్యంలో బతుకమ్మ పార్కు వద్ద నెలకొల్పిన భారీ గణనాథుని సోమవారం రాత్రి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ ప్రతినిధులు హనుమంత రావును ఘనంగా శాలువాతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మనం ప్రతి నిత్యం పాటించే సంప్రదాయాలు జరుపుకునే పండుగలు ఆరోగ్య సూత్రాలకు ప్రతిక లేనని అన్నారు. పూర్వీకులు నిర్దేశించిన ప్రతి పర్వదినాలలో పాటించే సంప్రదాయాన్ని సమాజహితం కోసమే రూపొందించారని తెలిపారు. నవరాత్రులు సందర్భంగా గణనాథుడిని భక్తిశ్రద్ధలతో పూజించి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు. అనంతరం కాలనీ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి నేతృత్వంలో ప్రతిరోజు సాంస్కృతిక కార్యక్రమాలతో అక్కడ ఆధ్యాత్మిక వాతావరణం కనిపిస్తుంది. గణనాథుని దర్శించుకున్న భక్తులకు అన్నదానం తో పాటు తీర్థ ప్రసాదలను అందజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు తిరుపతి రెడ్డి, రఘుపతి రావు, సుధాకర్ రెడ్డి, వేణుగోపాల్ శ్యామ్ రావు, రాజిరెడ్డి, మారుతి, వీరారెడ్డి, నారాయణ, శ్రీనివాస్, స్వామి, కేశవ్ తో పాటు కాలనీ ప్రతినిధులు, వాసులు పాల్గొన్నారు.

# తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ ఎలక్షన్ బరిలో డాక్టర్ సి ఆర్ కె ప్రసాద్



**మేడిపల్లి,విశాలభారతి:** తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తొమ్మిది సంవత్సరాల తర్వాత తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ ఎలక్షన్స్ మొదటిసారి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టు ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నందున తెలంగాణ రాష్ట్ర డాక్టర్స్ ఫోరం టిఎస్ డి ఎఫ్ తరఫున 13 మంది వివిధ రంగాల్లో పనిచేస్తున్న సీనియర్ డాక్టర్లు ఇంతకుముందు తెలంగాణ ఉద్యమం మరియు తెలంగాణ డాక్టర్స్ జేఏసీలో పనిచేసిన అనుభవం ఉన్న ఈ ప్యానెల్ ను గెలిపించి తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్లో ఒక మంచి మార్పు తెచ్చుకోవాలని తెలంగాణలో ప్రాక్టీస్ చేస్తున్న డాక్టర్ల అందరికీ నా విజ్ఞప్తి నా సీరియల్ నంబర్ 66 డాక్టర్ సి ఆర్ కె ప్రసాద్ గుర్తుపెట్టుకుని నన్ను మరియు మా ప్యానల్ ను మీ ఓటుతో దీవించగలరని మనవి.




# జలవిహార్ లో తొలిసారిగా తెలంగాణ ఆర్ట్ ఫెస్ట్ వేడుకలు

**శేరిలింగంపల్లి విశాల భారతి :** తెలంగాణ ఆర్ట్ ఫెస్ట్ ఉత్సవాలు తొలిసారిగా హైదరాబాద్ జలవిహార్ వేదికగా మూడు రోజులపాటు జరుగనున్నాయి. ఇందుకు సంబంధించిన పోస్టర్ ను ప్రముఖ సింగర్ ఎస్పీ చరణ్, స్వాతీ వాసిరెడ్డి, స్పందన వాసిరెడ్డి, మహేష్ ధీర సోమవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమాన్ని అక్టోబర్ 6, 7,8 తేదీలలో 3రోజుల పాటు ఘనంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఇందులో సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా చిత్రకారులు తమ చిత్రాలు ప్రదర్శిస్తారని అన్నారు. సమాజంలో ప్రతిభ ఉండి వెలుగులోకి రాని వారు ఎందరో ఉంటారని వారందరికీ కోసం ఈ ఆర్ట్ ఫెస్ట్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. కళారాధకులు, గాయకులకు తమ ప్రతిభని ప్రదర్శించే ఇది మంచి అవకాశమని, ప్రతి రోజు ఉదయం 10:30నుండి సాయంత్రం 7:30వరకు ఆర్ట్ ఫెస్ట్ ఉంటుందని నిర్వాహకులు చందానగర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో వెల్లడించారు. తమ ప్రతిభని ప్రపంచానికి చాటాలనుకునే వారికి మంచి అవకాశమని, అలాంటి వారు తమను సంప్రదించాలని వారు కోరారు.